www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 27 జూన్ 2023
5
చిత్తూరు



అవినీతి నిరూపిస్తే దేనికైనా సిద్ధం: ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అవినీతి నిరూపిస్తే దేనికైనా సిద్ధమని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సవాల్ విసిరారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గంలో నాలుగేళ్లలో రూ.1000 కోట్లకు పైగా ఖర్చు జన్మభూమి కమిటీల పేరిట లూటీ చేయలేదన్నారు. ప్రజలకు అందిన సంక్షేమ పథకాలే సాక్ష్యమని సెంటు భూమి కబ్జా చేసినా ఒక్క రూపాయి అవినీతి నిరూపించిన దేనికైనా సిద్ధమని తెలిపారు. చీలపల్లి సిఎంసి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ, జర్నలిస్టుల హెల్త్ కార్డులకు వైద్యం అందించే విధంగా ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్తానని, ముఖ్యమంత్రిచే సిఎంసి ఆసుపత్రిలో 300పడకల ఆసుపత్రికి భూమిపూజకు శ్రీకారం చుట్టామన్నారు. చిత్తూరులో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చిన ఘనత మాదే అన్నారు. ఇంకా అనేక అభివద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు తెలిపారు.

నిర్వాసితులను కేంద్రం ఆదుకోవాలి


సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు


చిత్తూరులో..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

మన రాష్ట్రానికి జీవనాడిగా పిలవబడుతున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టప్రకారం తక్షణమే పునరావాసం, పరిహారం చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్రకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంఘీభావం నిధి చిత్తూరు జిల్లాలో చేయడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు చిత్తూరులో పాల్గొని మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే ప్రత్యక్షంగా పరోక్షంగా ఐదు కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేకూరుతుందన్నారు. ఇంతటి బహుళ సార్ధక ప్రాజెక్టు మన రాష్ట్రానికే తలమానికం అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా సాగు, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్యాకేజీతో పాటు పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. మోడీ అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు గడిచిన ప్రాజెక్టు నిర్వాసితులకు అతిగతి లేదన్నారు. కేంద్రం నిధులు ఇవ్వకపోవడం పోలవరం నిర్మాణం ఆగిపోయిందని నిర్వాసితులకు పరిహారం చెల్లించలేదని తెలిపారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో కీలకమైన అంశం పునరావాసం, పునరావాసానికి కేంద్రం నిధులు ఇవ్వకపోతే ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో తెలియదన్నారు. కాబట్టి కేంద్రం ప్రభుత్వం నిధులు విడుదల చేసి పరిహారం పునరావాసం కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈసమస్యలపై వైసిపి, తెలుగుదేశం పార్టీలు వీటిని మరుగునపరిచి బిజెపికి భయపడి నిలదీయకుండా ఒకరిపైఒకరు తిట్టుకోవడం చూస్తుంటే సిగ్గేస్తుందన్నారు. వేలాది కుటుంబాలు మునిగిపోవడానికి గోదావరి వరదలు ఒక కారణం అయితే అసలు కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే అన్నారు. కేంద్రప్రభుత్వాన్ని నిలదీయడానికి నిధులు రాబట్టడానికి సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు విశేష స్పందన వస్తున్నదని, ఈపాదయాత్రలో నడుస్తున్న వందలామంది ప్రజలకు వాలంటరీలకు సహాయ సహకారాలు అందించడానికి ప్రతి ఒక్కరు ఆర్థికంగా వస్తురూపేణ సాయంచేసి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కె. సురేంద్ర, రాజేష్, లక్ష్మన్ పలమనేరులో గిరిధర్ గుప్తా, ఈశ్వరయ్య గంగవరంలో ఓబుల్ రాజు వీకోటలో భువనేశ్వరి ఆధ్వర్యంలో సంఘీభావనిధి కార్యక్రమాన్ని నిర్వహించారని, విశేష స్పందన వస్తున్నదని తెలిపారు.


పలమనేరు: సిపిఎం రాష్ట్రకమిటీ ఈనెల 20 నుంచి జులై 4వ తేదీ వరకు తలపెట్టిన పోలవరం నిర్వాసితుల మహాపాదయాత్రకు పలమనేరు ప్రజలు సంఘీభావం, సహకారం అందించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్త కోరారు. సోమవారం పలమనేరు పట్టణంలో సహాయనిధి కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఎం పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తా, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులందరికీ పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించాలన్నారు. అందుకు అవసరమైన నిధులు తక్షణమే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జూన్ 20 నుండి జులై 4వ తేదీ వరకు సిపిఎం పాదయాత్ర నిర్వహిస్తుందని తెలిపారు. ఈ యాత్ర జయప్రదంగా జరగడానికి కనీస భోజన సదుపాయాలు ఏర్పాటుకు నిత్యావసర వస్తువులు అవసరం ఉందనీ, అలాగే వర్షాల సమయం కావున యాత్ర సజావుగా సాగడానికి యాత్రలో పాల్గొనేవారికి గొడుగులు, రెయిన్ కోట్లు అవసరమవుతాయని కావున పోలవరం నిర్వాసితులకు సంఘీభావం తెలుపుతూ ప్రజలు వారికి తోచిన రీతిలో సహాయం అందించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, సంజయ్, ఆర్తి మరియు తదితరులు పాల్గొన్నారు.


పలమనేరులో..

2,677మంది జూనియర్ అడ్వకేట్‌లకు

వైఎస్ఆర్ లా నేస్తం లబ్ది

నాలుగో విడత పంపిణీ



లా నేస్తం కార్యక్రమంలో చెక్కులు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వైఎస్సార్ లా నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాదికి దాదాపుగా 2,677 మంది జూనియర్ అడ్వకేట్ చెల్లెమ్మలకు, తమ్ముళ్లకు మంచి చేస్తూ రూ.6,12,65,000లు వారి అకౌంట్‌లో జమ చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి కంప్యూటర్‌లో బటన్‌నొక్కి నాలుగవ విడత వై.యస్.ఆర్ లా నేస్తం లబ్ధిని అర్హులైన జూనియర్ అడ్వకేట్‌ల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ అప్పుడే చదువులు పూర్తై కోర్టుల్లో అడుగుపెడుతున్న పరిస్థితుల్లో వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేందుకు, వారికి తోడుగా నిలుస్తూ ప్రతి నెలా రూ.5వేలు, ఏడాదిలో రూ.60వేలు ఇస్తున్నామని, మూడేళ్లలో ఇలా ఒక్కొక్కరికీ రూ.1.80లక్షలు ఇస్తున్నామన్నారు. దీనివల్ల వత్తిలో వాళ్లు నిలదొక్కుకుని, ఇబ్బంది పడకుండా జీవితంలో ముందుకు వెళ్తారన్న మంచి ఆలోచనతో ఈ పథకం ప్రారంభించామని తెలిపారు. జిల్లాలోని 97మంది జూనియర్ అడ్వకేట్‌లకు నాలుగో విడత వై.యస్.ఆర్ లా నేస్తం ద్వారా స్టైఫండ్‌లు వారి ఖాతాలకు జమ కావడం జరిగిందన్నారు. ఈకార్యక్రమానికి వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, రాష్ట్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి, జెడ్పి వైస్‌చైర్మన్ రమ్య, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్మన్ భారతి, డిఆర్డిఏ పిడి తులసి, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నాడు -నేడు పనులు నిర్లక్ష్యం చేయొద్దు: కలెక్టర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: నాడు- నేడు రెండో విడత పనులలో మేజర్, మైనర్ మరమ్మతులకే ప్రథమ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ సమీక్షలో భాగంగా నాడు- నేడు పురోగతి, ఐఎఫ్‌బి ఇన్స్టాలేషన్ గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో, జగనన్న విద్యాకానుక బయోమెట్రిక్ ఆథెంటిఫికేషన్ తదితర అంశాలపై డీవైఈఓ, అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు- నేడు పనులకు అధిక ప్రాధాన్యతిస్తున్నదని పాఠశాలల పునః ప్రారంభం నాటికే ఈ పనులు జరుగుతున్న పాఠశాలల్లో పనులు పూర్తి కావాలని పదేపదే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాల ద్వారా ఎంఈఓలకు చెప్పినా ఈ విషయంలో నిర్లక్ష్యం తగదని మండిపడ్డారు. ఎన్నిసార్లు చెప్పినా అర్థం కావడం లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభమైన తరువాత పనులు చేపట్టడం విద్యార్థులకు అసౌకర్యాన్ని కల్పిస్తుందని ఈ అంశాన్ని దష్టిలో ఉంచుకొని ఎంఈఓలు ఏ పనులను పూర్తి చేయాలో అనే అంశంపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. ఈ విషయంలో మిగులు బడ్జెట్ ఉన్న పాఠశాలల పాఠశాల కమిటీలు, ప్రధానోపాధ్యాయులు సహకరించడం లేదంటూ సమావేశంలో వి.కోట ఎంఈఓ కలెక్టర్ దష్టికి తీసుకురాగా పాఠశాలల నిర్వహణకు ఇచ్చిన బడ్జెట్‌ను సర్దుబాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వి.కోట మండలం జడ్పీహెచ్ఎస్ వి.కోట (ఉర్దూ), చింతమాకులపల్లి, జౌనిపల్లి, లింగాపురం, కొంగాటం హెచ్ఎంల ఈనెల జీతాలు నిలుపుదలకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. నాడు- నేడు పనులు పూర్తయిన పాఠశాలల్లో అందుకు సంబంధించిన ఫోటోలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెంటనే అప్లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలని ఎంఈఓ లను ఆదేశించారు. సెంట్రల్ ప్రొక్యూర్మెంట్‌కు సంబంధించి ఐఎఫ్‌బి ఇన్స్టాలేషన్ ప్రక్రియను పూర్తి చేయడంలో ఎంఈఓ లకు ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయం చేయాలని తెలిపారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియోలో భాగంగా పదవ తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు తిరిగి విద్యనభ్యసించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించి విద్యార్థుల బయోమెట్రిక్ ఆథెంటిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. డిఈఓ విజయేంద్రరావు, సమగ్ర శిక్ష ఏపీసి వెంకట రమణారెడ్డి, చిత్తూరు డివైఈఓ చంద్రశేఖర్, అధికారులు ఎంఈఓలు పాల్గొన్నారు.

స్పందనకు 185 అర్జీలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డిలతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 185 అర్జీలు రాగా, ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 148, హౌసింగ్ శాఖ 3, జిల్లా ఎంప్లాయ్ మెంట్ 2, జిల్లా విద్యాశాఖ 2, పోలీసుశాఖ 4, ఎస్ఇ రహదారులు, భవనాలు1, ఎస్ఇ పంచాయతీరాజ్ శాఖ 1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు 1, డిఆర్‌డిఎ 1, జిల్లా విద్యాశాఖ 1, పెన్షన్, రేషన్‌కార్డులు, ఇతరులు 21 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, జడ్పీ సీఈఓకు తమ వినతులను అందజేశారు.

దళితులను మోసం చేసిన వీఆర్ఓ పై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్ ఎదుట సిపిఎం ధర్నా


వీఆర్వో పై చర్యలు తీసుకోవాలంటూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న దళితులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వెదురుకుప్పం మండలం, తిరుమలయ్యగారి పంచాయతీ చెంచుగూడకు చెందిన దళితులకు అన్యాయం చేసిన వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రామస్తులతో సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేయడం జరిగింది. ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ గ్రామంలో దళితుల అనుభవంలో ఉన్న గ్రామ కంఠం భూమిని అక్రమంగా అగ్రకులస్తులకు పట్టా ఇచ్చిన వీఆర్వో బాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెదురుకుప్పం మండలంలో ప్రభుత్వ భూములను అన్యాక్రాంతమవుతున్న తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు. దళిత కుటుంబాలు గ్రామకంఠ భూమిని వారి అనుభవంలో ఉంచుకొని వారి అవసరాలకు ఉపయోగించుకుంటుంటే అలాంటి భూమిపై కన్నేసిన అగ్రవర్ణాలకు రెవెన్యూ అధికారుల సహకరించడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

అంతర్రాష్ట్ర రోడ్లు వెంటనే బాగుచేయండి

సిపిఎం, సిపిఐ, జనసేన డిమాండ్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: యాదమరి మండలంలోని జోడిచింతల నుంచి తమిళనాడు సరిహద్దు వరకు ఉన్న మరమ్మతులు చేపట్టాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేయడం జరిగింది. ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్, జనసేన జిల్లా కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ మండలంలోని అంతర్రాష్ట్ర రహదారి గత నాలుగు సంవత్సరాలుగా చరిత్రలో ఎప్పుడు లేనివిధంగా గుంతలమయ్యాయని దీని వలన ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. ఈ రోడ్ల పరిస్థితి వివిధ మాధ్యమాల ద్వారా అనేకసార్లు నిరసనలు ప్రదర్శించి ప్రభుత్వం దష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకపోయిందని, ఇదే మార్గంలో స్థానిక ప్రజాప్రతినిధులు పలుమార్లు ప్రయాణం చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు కాబట్టి వారందరూ తమ పదవులకు రాజీనామా చేసి తమతో పాటు ప్రజలపక్షాన నిలబడి ప్రజలకోసం ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ సమస్యను ప్రజాఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇందులో అన్నివర్గాల ప్రజలను ప్రజాసంఘాలను భాగస్వాముల కావాలని పిలుపునిచ్చారు. ఈ సమస్య పరిష్కారమయ్యేంత వరకు అఖిలపక్షం ప్రజలకు అండగా ఉంటుందని తెలియజేశారు. జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు వేముల పవన్, బి.రవికుమార్, కార్యదర్శులు రమేష్, చంద్ర, పవన్, సంయుక్త కార్యదర్శి పాండియన్, బాలలోకేష్ రాయల్, వెంకటేష్, ఎం.వెంకటేష్, ప్రభాకర్, బాలకష్ణ, మాధవ తదితరులు పాల్గొన్నారు.

కుప్పం అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యం..!

చంద్రబాబు కుప్పంను అభివృద్ధి చేయలేదు : మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి -రామకుప్పం

కుప్పం నియోజకవర్గం దశా.. దిశా.. అభివద్ధి చేయడం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమవుతుందని భూగర్భ, అటవీ, విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పంద్యాల మడుగు, గెరిగపల్లి, బందార్లపల్లి, ముద్దన పల్లి, మణేంద్రం, రాజుపేట తదితర గ్రామపంచాయతీల లో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సభల్లో ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఏమి అభివద్ధి చేయక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి ఉపాధి పొందుతున్నారన్నారు. కుప్పంను మున్సిపాలిటీ చేసి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన ఘనత సిఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నాడు- నేడు పనుల ద్వారా భవనాలు నిర్మాణం, గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్సీ భరత్‌ను గెలిపించాలని, ఆయనకు మంత్రి పదవి ఇవ్వడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. మరో మారు వైసిపి ఆదరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివద్ధి జరిగిందని, నవరత్నాలతో పేద ప్రజలకు విరివిగా ఆర్థిక అభివద్ధి జరిగిందన్నారు. ఎంపి రెడ్డెప్పా, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు: డిప్యూటీ సిఎం


లబ్దిదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి- కార్వేటినగరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివద్ధే ధ్యేయంగా ప్రతి ఇంటికీ గడప వద్దకే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతున్నాయని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం ఎంఎం విలాసం గ్రామ సచివాలయాల పరిధిలోని జీలావారికండ్రిగ, ఎద్దారపుకండ్రిగ, పసలవాని మిట్ట, మర్రిమాను ఇండ్లు, కేశవకుప్పం, కేశవకుప్పం ఎస్టీకాలనీ, తానా ఇండ్లు గ్రామాల్లో సర్పంచ్ జ్యోతి, మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్దిని వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్ లెట్లను పంపిణీ చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు కషి చేస్తాన్నామని తెలిపారు. అనంతరం ఎద్దాపరపు కండ్రిగ గ్రామస్తులు గ్రామానికి ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేయాలన్నారు. దీంతో స్పందించిన డిప్యూటీ సిఎం వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచులు ధనంజయ వర్మ, పవన్‌కుమార్, ఎంపీటీసీ దేశమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాధరెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ గోపి, ఆనందయ్య, హౌసింగ్ డీఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మోహన మురళీ, తహశీల్దార్ రవికుమారాజు, విద్యుత్ ఏడీఈ నాగరాజు ఏఈలు పాల్గొన్నారు.

ఎస్పీడీసీఎల్ సబ్‌స్టేషన్ ఎదుట సీఐటీయూ నిరసన



ఎస్పీడీసీఎల్ సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు, మగ్గం కార్మికులు

ప్రజాశక్తి- నగరి: పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలనే డిమాండ్‌తో ఏపీ ఎస్పీడీసీఎల్ సబ్‌స్టేషన్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సర్దుబాటు ఛార్జీల పేరిట పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కొత్తపేటలోని ఏపీ ఎస్పీడీసీఎల్ ఎడి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి ఆర్.వెంకటేష్ మాట్లాడుతూ గతంలో విద్యుత్ ఛార్జీల పేరిట ఒక్కో కనెక్షన్ మీద దాదాపు రూ.1500 నుంచి 4500లు వరకు పెంచి మరమగ్గ కార్మికుల జీవనశైలిని దుర్భర పరిస్థితికి విద్యుత్‌శాఖ చేర్చిందన్నారు. ఇది చాలదన్నట్టుగా మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా ప్రస్తుతం ఫ్యూయల్ అడ్జస్ట్మెంట్ చార్జెస్ (ఇందన సద్దుబాటు ఛార్జీలు) పేరిట యూనిట్‌కు 68పైసలు ఛార్జీలను పెంచడంతో ఒక్కో కనెక్షన్ మీద దాదాపు రూ.2000లు మేరకు భారం పడుతుందని, తద్వారా మరమగ్గ కార్మికులను తమ వత్తిని వదిలేసి పక్క రాష్ట్రంలో కుటుంబ పోషణ నిమిత్తం బిక్షం ఎత్తుకునే దీనమైన పరిస్థితికి వెళ్లిపోయారని తెలిపారు. వెంటనే మంత్రి విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించేందుకు చర్యలు తీసుకోవాలని సిఐటియు యూనియన్ గా డిమాండ్ చేశారు. అనంతరం చిత్తూరు జిల్లా మరమగ్గ కార్మికుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 50, 000 మంది కార్మికులు నేత వత్తి మీద ఆధారపడి ఉన్నారని గుర్తు చేశారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి విద్యుత్‌శాఖ వివిధరకాల పేర్లతో ఛార్జీలను పెంచేసి మరమగ్గ కార్మికుల మీద భారాన్ని మోపుతుందని, ఈ విషయంపై ఎన్నోసార్లు విద్యుత్ శాఖ ఉన్నతస్థాయి అధికారులకు మరమగ్గ కార్మికుల తమ గోడులను విన్నవించుకున్నా ఫలితం శూన్యమన్నారు. ఇకనైనా మరలా కార్మికుల సమస్యలను అర్థం చేసుకొని వెంటనే పెంచిన ఇంధన సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని లేనిప్రక్షంలో నియోజకవర్గ మొత్తం మీద ఉన్న మరమగ్గ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ ఏఈకి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. మరమగ్గ కార్మికుల సంక్షేమ సంఘం నియోజకవర్గస్థాయి నాయకులు జగదీష్, షణ్ముగం, కాలతి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో జరుగుతున్న అభివద్ధి పనులను నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ సోమవారం ఉదయం పరిశీలించారు. మురుగానిపల్లి పరిధిలో కట్టమంచి బైపాస్‌ను కలిపే రోడ్డుపై సిమెంట్ రోడ్డు పనులు వారం రోజులుగా జరుగుతున్నాయి. ఈపనులను సోమవారం కమీషనర్ పరిశీలించి నాణ్యతను తనిఖీ చేశారు. రోడ్డు పనులు జరుగుతున్న తీరుపై ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. పనుల్లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. రోడ్డుపనులు ఎప్పుడు పూర్తిచేస్తారని ప్రశ్నించారు. సోమవారం సాయంత్రానికి రోడ్డునిర్మాణం పూర్తి అవుతుందని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. అనంతరం కమిషనర్ గంగినేని చెరువును పరిశీలించారు. గంగినేని చెరువు నుంచి దుర్వాసన వస్తోందని ఫిర్యాదులు రావడంతో చెరువుల పేర్కొన్న గుర్రపు డెక్క, ఇతర వ్యర్థాలను తొలగించే పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పనులు జరుగుతున్న తీరును కమిషనర్ తనిఖీ చేశారు. గుర్రపు డెక్క వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఎంఈ వెంకట ప్రసాద్, డీఈ రమణ, ఏఈలు పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించండి

ఎమ్మెల్యే వెంకటేగౌడ, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



ప్రజాశక్తి- వికోట: రాష్ట్రాన్ని అభివద్ధి, సంక్షేమ బాటలో నడిపిస్తూ ప్రజల కోసం అహర్నిశలు పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు మరలా ఆదరించాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం యాలకులు సచివాలయ పరిధిలోని గ్రామాల్లో జడ్పీ చైర్మన్‌తో కలసి ఎమ్మెల్యే ప్రతి గడపను సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో చేసిన అభివద్ధి సంక్షేమ పథకాలే గ్రామాల్లో ప్రజల నుండి తమకు లభిస్తున్న ఆదరణకు నిదర్శనం అన్నారు. అర్హత ప్రమాణికంగా అడిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందించాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి జరిగిన అభివద్ధిని తెలియజేసే కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేశారు. ప్రజల నుంచి అందిన పలు సమస్యలను సత్వరం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, పలమనేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, వైస్‌ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, తమీంఖాన్, సర్పంచ్ బషీర్, ఎంపీటీసీ విజయశాంతి, సింగిల్ విండో అధ్యక్షులు గోపిరెడ్డి, శ్రీరాములురెడ్డితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో

అలసత్వం చేయకండి



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 17 ఫిర్యాదులను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్ నేరుగా స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి 17 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ అడిషనల్ ఎస్పీ బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 17 ఫిర్యాదులు అందగా వాటిలో ఆస్తి తగాదాలు 4, బాలిక మిస్సింగ్ 1, వేధింపులు 3, భూ తగాదాలు 8, ఆస్తి తగాదాలు 1 ఉన్నాయి.

ఎల్ఐసి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్‌కు ఘన సన్మానం



ప్రజాశక్తి- యాదమరి: లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ రమేష్ కుమార్‌కు చిత్తూరు ఎల్ఐసి కార్యాలయ సిబ్బంది, ఏజెంట్లు ఘనంగా సోమవారం సన్మానించారు. చిత్తూరు ఎల్ఐసి కార్యాలయంలో గత 23సంవత్సరాలుగా రమేష్‌కుమార్ డెవలప్మెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. ఆయన పీలేరు ఎల్ఐసి కార్యాలయంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఈసందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది, ఏజెంట్ మిత్రులు భారీ పూలమాలవేసి దుస్సాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్, డెవలప్మెంట్ ఆఫీసర్ రమేష్ కుమార్ కుటుంబ సభ్యులు ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి- సోమల: మండల అభివృద్ధి కార్యాలయానికి కూతవేటు దూరంలోనున్న దిద్దివారిపల్లి సచివాలయాన్ని మండల అభివృద్ధి అధికారి నాగరాజు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. సచివాలయానికి వచ్చే సమస్యల అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ అప్లోడ్ చేసి సమస్యల పరిష్కారానికి సిబ్బంది క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. సచివాలయ సిబ్బంది యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలని సచివాలయ పరిధిలోని గృహ నిర్మాణాల పనితీరు నిర్మాణాల వేగవంతం చేయడం చేయాలని, కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి దివ్యభారతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి- నగరి: అపరిష్కృత సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అన్నారు. సోమవారం నగరి పట్టణం కొంమిట్ట సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వాలంటీర్లు, గృహసారధులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రతిఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు, సర్టిఫికేట్లకు సంబంధించిన వివరాలు సేకరించారు. 32 మంది సమస్యలున్నాయంటూ వచ్చిన జగనన్న సురక్ష బందానికి వారి సమస్యలు విన్నవించుకున్నారు. సమస్యల పరిష్కారానికి కావలసిన పత్రాలను అప్పుడే సేకరించి వాటిని సచివాలయాల్లో పొందుపరచి టోకెన్లు పొందుపరుస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, మునికృష్ణారెడ్డి, డీఈ నరేష్, సచివాలయ అడ్మిన్ భాస్కర్, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్

జిల్లా అధ్యక్షులుగా పి.రమణ

ప్రజాశక్తి- గంగవరం: విజయవాడ ఏపీఎన్జీవో కార్యాలయంలో జరిగిన రాష్ట్ర సమావేశంలో చిత్తూరు జిల్లా గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులుగా గంగవరం మండలం గంగవరం -2 సచివాలయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి.రమణను నియమించడం జరిగిందని పలమనేరు పట్టణ ఎన్జీవో అధ్యక్షులు ఆనంద్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు జానిపాషా, ఉపాధ్యక్షుడు హరికి కతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పని చేస్తున్న వార్డు, సచివాలయం ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి వారి సంక్షేమానికి, సంఘం పరంగా కషి చేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా హరి

ఇదే సమావేశంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎన్నికల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గంగవరం మండలం జీడిమాకులపల్లి పంచాయతీ కార్యదర్శి ఎస్.హరి తిరిగి ఎన్నికయ్యారు. వీరి నియామకం పట్ల పలమనేరు ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

దళితులపై పోలీసుల హింస ఎక్కువైంది

వీసీకే పార్టీ ఆందోళన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగన్‌రెడ్డి ప్రభుత్వంలో దళితులపై పోలీసుల హింస ఎక్కువైందని, ఎన్ని దురాగతాలు జరుగుతున్నా ముఖ్యమంత్రి గాని, దళిత హోంమంత్రి గాని, దళిత ఉప ముఖ్యమంత్రి గాని స్పందించడం లేదని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పీటీయం శివప్రసాద్ మండిపడ్డారు. సోమవారం వీసీకే పార్టీ కార్యకర్తలు, నాయకులు చిత్తూరు కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని కర్ణగిరి జిల్లా నుండి కొందరు దళితుల్ని చిత్తూరు జిల్లా పూతలపట్టు పోలీసులు దొంగతనం ఆరోపణపై తీసుకొచ్చి, జైభీమ్ సినిమా తరహాలో చిత్రహింసలు పెట్టారని దీనిపై బాధితులు కృష్ణగిరిలో పలు ఫిర్యాదులు చేయడంతో ఇక్కడి ఎస్పి స్పందించి ఒక సిఐ, ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్‌తోపాటు మరో నలుగురు పోలీసులపై కేసు నమోదు చేసి వారిని బదిలీ చేశారని అయితే ఇదంతా తూతూ మంత్రంగా చేశారని, బాధితులకు జరిగిన అన్యాయంపై న్యాయవిచారణ జరిపించి, బాధ్యులైన పోలీసులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు చెన్నై నుండి వీసీకే పార్టీ తెలుగు రాష్ట్రాల ఇంచార్జి బాలసింగం విచ్చేశారు. వీసీకే పార్టీ ఎంపీలు డాక్టర్ తిరుమావళవన్, డాక్టర్ రవికుమార్‌లు ద్వారా పార్లమెంటులో ఆందోళన చేయిస్తామని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వీసీకే పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉలగనాదన్ గణపతి, తమిళనాడు వీసీకే నేతలు నీలవనత్తన్ నెలవన్, దళపతి సుందర్, ముత్యాల మోహన్, పాలకుంట శ్రీనివాసులు, బాలకష్ణ, మహేష్ పాల్గొన్నారు.

పాముకాటుతో కూలీ మృతి

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం: పొట్టకూటి కోసం కూలీ పనికి వెళ్లి పాము కాటుకి గురై మరణించిన ఘటన ఎస్ఆర్ పురం మండలం ముద్దికుప్పం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల మేరకు మండలంలోని ముద్దుకుప్పం గ్రామానికి చెందిన మునస్వామి (42) మామిడికాయల కోత పనిచేసుకుంటూ మండలంలోని, మెదవాద గ్రామ పొలంలో ఉన్న తోపులో మామిడి కాయలు కోస్తూ పనిలో నిమగ్నమై ఉన్నాడు. ఈ సమయంలో చెత్తాచెదారంలో ఉన్న పాములు గుర్తించపోవడంతో మునస్వామి పాము కాటుకు గురైనాడు. స్థానికులు హుటాహుటిన ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో మతి చెందాడు.

మాజీ కౌన్సిలర్ ఇంటిలో భారీ చోరీ

రూ.30లక్షల నగలు, నగదు అపహరణ

ప్రజాశక్తి - పలమనేరు

పట్టణంలోని కెవి స్ట్రీట్‌లో నివాసం ఉంటున్న మాజీ కౌన్సిలర్ అశోక్ కుమార్ ఇంటిలోకి ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చొరబడి సుమారు రూ.30లక్షల నగదు, నగలు చోరీ చేశారు. సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు అశోక్ కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండేవారు. బెంగళూరులో ఓ ఫంక్షన్ నిమిత్తం కుటుంబంతో కలిసి ఇంటికి తాళం వేసుకొని వెళారు. ఇదే అదునుగా భావించిన దుండగులు తాళం పగలగొట్టి ఇంటిలోకి చొరబడి రూ.30లక్షల నగదు, నగలు దోచుకెళ్లారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని అతి త్వరలో నిందితులను పట్టుకుంటామని సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఐచర్ ఢీకొనడంతో ఓ వ్యక్తి మతి చెందిన సంఘటన మండలంలోని బలిజపల్లి సమీపం వద్ద ఆదివారం చోటు చేసుకున్నది. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పలమనేరు మండలం మంచిసెట్టికుంటకు చెందిన నీలకంఠ ద్విచక్ర వాహనంలో గంగాధర నెల్లూరు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా బలిజపల్లి సమీపం వద్ద ద్విచక్ర వాహనంకు పెట్రోల్ పట్టించేందుకు రోడ్డు దాటి వెళుతుండగా చిత్తూరు నుండి బెంగళూరుకు వెళ్తున్న ఐచర్ వాహనం ఢీకొంది. ఈప్రమాదంలో నీలకంఠ అక్కడికక్కడే మతి చెందాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

మత్తుకు బానిసైతే భారీ మూల్యం తప్పదు



పలమనేరులో..

ప్రజాశక్తి-కార్వేటినగరం: మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలకు బానిసలైతే భారీ మూల్యం చెల్లించక తప్పదని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజియులురెడ్డి అన్నారు. అంతర్జాతీయత మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ స్పెషల్ ఎన్ఫోర్సు మెంట్ డిపార్టుమెంట్ సంయుక్తంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ధనంజయరెడ్డి విద్యార్థుల చేత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్య వంతమైన జీవితాన్ని గడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఫోర్సు మెంట్ సీ.ఐ నాగరాజు, ఎస్ఐ భాస్కర్, సివిల్ సిఐ చంద్రశేఖర్, ఏఎస్ఐ మినికష్ణ, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్రెడ్డి పాల్గొన్నారు.

పలమనేరు: డ్రగ్స్ రహిత సమాజం సాధించేందుకు సహకారం అందించాలని డిఎస్పి సుధాకర్‌రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. సోమవారం డ్రగ్స్ దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా డిఎస్పి తమ సిబ్బందితో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణ సిఐ చంద్రశేఖర్, గంగవరం సిఐ అశోక్ కుమార్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరమని సీఐ నాగరాజు రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మత్తు పదార్థాల నివారణ దినోత్సవ కార్యక్రమం విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగింది. విజ్ఞాన్ డిగ్రీ కళాశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించి మానవహారం ఏర్పడి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఎస్ఐ రాంభూపాల్, హెడ్ కానిస్టేబుల్ గజేంద్ర, కానిస్టేబుల్ అనిత, ముబారక్, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరి: యువత మాదకద్రవ్యాలకు



నగరిలో..

దూరంగా ఉండాలని సీఐ శ్రీనివాసంతి అన్నారు. సోమవారం పట్టణంలో విద్యార్థులతో కలసి ఆమె ర్యాలీ, మానవహారం నిర్వహించారు. విద్యార్థుల చేత డ్రగ్స్ వ్యతిరేక ప్రమాణస్వీకారం చేయించారు. ఎస్ఐ రాజా కుల్లాయప్ప, కళాశాల జేకేసీ కోఆర్డినేటర్ నాగార్జున, పిజి ప్రోగ్రాం కోఆర్డినేటర్ వేణుగోపాల్, ధర్మారావు, మున్వర్, సుహాసిని, లాల్ భాషా, స్వప్న, ఏఎస్ఐ లోకనాధం పాల్గొన్నారు.



విజయపురంలో..


విజయపురం: స్థానిక మండలంలోని పొన్నూరు సబ్‌స్టేషన్ కూడలి వద్ద నగరి రూరల్ సిఐ రాజశేఖర్ మత్తుపదార్థాలు దూరంగా ఉండాలని విద్యార్థులతో మానవహారం ర్యాలీ నిర్వహించారు. ఎస్సై నరేష్, నింద్ర ఎస్ఐ శివ శంకర్, ఏఎస్సై పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సోమల: సమాజంలో యువత మాదకద్రవ్యాల వాడకం పట్ల ఆకర్షితులు కాకూడదని, వీటి వాడడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తి జీవితాలు నాశనమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జయరాం తెలిపారు. ఈసందర్భంగా జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకదవ్యాలు అనర్థాలు అనే అంశంపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు శివయ్య, గౌతమ్, సుధా, రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కమ్మనపల్లి మోడల్ స్కూల్‌లో సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన సమాజ శ్రేయస్సుకు సహకరించాలని డ్రగ్స్ హానికరమని ప్రతిజ్ఞ చేయించారు. పద్మ, జోత్స్న, విజయమ్మ, అమరావతి పాల్గొన్నారు.

చౌడేపల్లి: డ్రగ్స్‌కు యువత అలవాటు పడద్దని ఎస్ఐ రవికుమార్ అన్నారు. సోమవారం ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, పోలీసులు ర్యాలీ నిర్వహించారు.

యాదమరి: మాదకద్రవ్యాలతో యువత భవిష్యత్తు అంధకారమవుతోందని, వీటికి దూరంగా ఉండాలని ప్రపంచ డ్రగ్స్ దినోత్సవండే సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను రూపుమాపడానికి యాదమరిలో ఎస్ఈబి వారు పోలీసులు, విద్యార్థులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి బస్సు స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్ఇబి సీఐ చంద్రశేఖర్, తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో శివరామ్, ఎస్ఇబి ఎస్సై మోహన్ బాబు, యాదమరి ఎస్సై సుమన్ పాల్గొన్నారు.




కార్వేటినగరంలో..

కలసికట్టుగా కష్టపడి పనిచేయాలి

మాజీ మంత్రి అమరనాథ రెడ్డి

ప్రజాశక్తి- పలమనేరు: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా కష్టపడి పనిచేయాలని మాజీమంత్రి అమరనాథరెడ్డి తెలిపారు. పలమనేరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ పరిశీలకులు దశరథాచారి అధ్యక్షతన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంపై చర్చావేదిక సమావేశం సోమవారం జరిగింది. అమరనాథరెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు చేస్తున్న అక్రమాలను అడ్డుకుని, వారు చేస్తున్న అవినీతిని ఎక్కడికక్కడ ఎండగట్టాలన్నారు. రాజకీయ నాయకులు పోరాటం చేస్తేనే నాయకత్వం వస్తుందనే అంశాన్ని గుర్తించుకోవాలన్నారు. ప్రతిపక్షంలో ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని ఒకరిద్దరు కష్టపడితే సరిపోదని సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అధికారపార్టీ నేతలు చేసే ప్రతి తప్పును ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాసమస్యల పై నాయకులు అవగాహన కలిగి ఉండాలని తక్షణ పరిష్కారానికి కషిచేయాలన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రవేశ పెట్టిన మినీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి విస్తతం చేయాలని సూచించారు. మేనిఫెస్టోలోని అంశాలను ఆయన వివరించారు. మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ఆనంద్, సోమశేఖర్ గౌడ్, ఆర్.బి.సి కుట్టి, నాగరాజు రెడ్డి పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న అమరనాథ రెడ్డి

సిఎం పర్యటనను విజయవంతం చేద్దాం: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

జులై 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనను అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి జూలై 4న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్తూరు జిల్లా కేంద్రం పర్యటనకు సంబంధించి వివిధశాఖ అధికారులతో ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రావడం జరుగుతుందని, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్నిశాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖ అధికారులు వారి వారికి సంబంధించి ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. మళ్లీ ఒకమారు అధికారులు అందరితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డితో కలసి ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పి సీఈవో ప్రభాకర్ రెడ్డి, పీడీలు డిఆర్డిఏ, డ్వామా, మెప్మా, ఐసిడిఎస్, హౌసింగ్, తులసి, గంగాభవాని, రాధమ్మ, నాగ శైలజ, పద్మనాభం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకష్ణ, ఉద్యాన శాఖ డిడి మధుసూదన్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రభాకర్, పంచాయతీరాజ్ చంద్రశేఖర్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ, ఆర్టీసీ ఆర్ఎం జితేందర్ రెడ్డి, డిఎల్‌డిఓ రవికుమార్, డిసిఓ, విద్యుత్, ఆర్అండ్‌బి, పోలీసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ద్రవిడ వర్శిటీలో ప్రశాంతంగా యుజి సెమిస్టర్ పరీక్షలు

ప్రజాశక్తి- గుడిపల్లి

ద్రావిడ విశ్వవిద్యాలయంలో యుజి సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం వర్శిటీలో యుజి పరీక్షల కేంద్రాలను వీసీ ఆచార్య తుమ్మల రామకష్ణ తనిఖీ చేశారు. పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి పర్యవేక్షించారు. పరీక్షలు ముగిసిన వెంటనే వీలైనంత త్వరగా ఫలితాలను వెల్లడిస్తామని తెలిపారు. ఆయన వెంట వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, పరీక్షల డీన్ ఆచార్య అరవింద్ కుమార్, వర్శిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ పి.నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమిస్తున్న

ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి..

ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు యశస్విని డిమాండ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ప్రభుత్వ ఆదేశాలకు అధిక్రమిస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ అమ్మకంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు యశస్విని డిమాండ్ చేశారు. చిత్తూరు, పలమనేరు, నగిరి, పుంగనూరు, కుప్పం మున్సిపాలిటీలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలలో ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదని, విద్యార్థులకు సరిపడా మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని అలాంటి విద్యాసమస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అమ్మాయిలున్న పాఠశాలలో సరైన టాయిలెట్స్ కూడా లేవని ఫీజులు మాత్రం వేలకువేటు దండుకుంటున్నారు. అనేక పాఠశాలలో గుర్తింపు లేకుండా ఇతరుల గుర్తింపుతో నడుపుతూ విద్యార్థులకు తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఇలాంటి వాటిపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కాలేజీల బస్సులు సరైన కండిషన్లో లేవని వాటిపై ఆర్‌టిఓ అధికారులు సరైన పర్యవేక్షణ చేయాలని కోరారు. జిల్లాలో విద్యారంగంలోని స్థానిక సమస్యలను పరిష్కరించాలిని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

ఎంఈఓ-2 శివరత్నమ్మ

ప్రజాశక్తి- సోమల: మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న నాడు-నేడు అభివద్ధి పనులను సకాలంలో త్వరితగతిన పూర్తిచేయాలని ఎంఈఓ-2 శివరత్నమ్మ కోరారు. ఆవులపల్లి పంచాయతీ కలమందల వారిపల్లె ప్రాథమిక పాఠశాలను ఆమె సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపడుతున్న నాడు -నేడు తరగతి గదుల నిర్మాణ పనితీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థుల పాఠశాల సిబ్బంది హాజరు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి జగనన్న విద్యా కానుక కిట్లను అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని మధ్యాహ్నం భోజనాన్ని రుచికరంగా వండిపెట్టాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మంత్రి అంబటిని కలిసిన రామచంద్రారెడ్డి



బంగారుపాళ్యం: మంత్రి అంబాటిని కలిసిన జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి సోమవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా నుంచి రామచంద్రారెడ్డి రాష్ట్రస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అంబాటికి పుష్ప గుచ్ఛం అందించి మండలంలోని పలు సమస్యలపై విన్నవించి పరిష్కరించాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పిల్లల చదువులపై శ్రద్ధ చూపాలి

సోమల: పాఠశాలల్లో చదివే పిల్లల తల్లిదండ్రులు తమ చిన్నారుల చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సోమల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య అన్నారు. సోమవారం పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల చదువుల పట్ల ఎంతో శ్రద్ధ చూపి, విద్యార్థులకు ఎన్నో వసతి సౌకర్యాలు మధ్యాహ్న భోజనం యూనిఫాం పుస్తకాలు తదితర అన్ని ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపి ఇంటికి రాగానే వారు ఏం చదువుతున్నారో పర్యవేక్షణ చేయాలని కోరారు.

'కుష్టుపై అవగాహన కలిగి ఉండాలి'

సోమల: కుష్టు వ్యాధి రాకుండా, వచ్చినా ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి అన్నదానిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని విజయలక్ష్మి అన్నారు. కుష్టు వ్యాధి నివారణ వారోత్సవాల సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గ్రామాలలో ప్రజలకు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అవగాహన కార్యక్రమాలు, ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు చేయించుకుంటే నివారణ చర్యలలో భాగంగా ప్రభుత్వం అన్ని మందులను పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈనెల 26 నుండి జూలై 15వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఎంపీహెచ్ఈఓ కుమార్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పద్యాల పోటీలో విద్యార్థుల ప్రతిభ

నగరి: జిల్లా కేంద్రం చిత్తూరులో జరిగిన జన్ బాగిదారి కార్యక్రమంలో పద్యాల పోటీల్లో నగరి మండలం, నంబాకం మండలప్రరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన యం.గమ్యశ్రీ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. సోమవారం ప్రతిభ చూపిన విద్యార్థిని, తెలుగు ఉపాధ్యాయురాలు వనితకుమారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు సర్వసభ్య సమావేశం

పాలసముద్రం: ఈనెల 27వ తేదీ మంగళవారం జరుగుతున్న సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు తెలిపారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులకు ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీపీ శ్యామల శివప్రకాష్‌రాజు మాట్లాడుతూ మండలంలో నేడు జరుగునున్న సర్వసభ్య సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మండలం అభివద్ధి చేయడానికి కావలసిన పనులను సర్వేచేసి సమావేశంలో విన్నవించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌కుమార్, ఏవో విద్యావతి, సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను సత్కరించిన ఎంపిటిసి



వెదురుకుప్పం: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ సోమవారంను ఎంపిటిసి బండిరోషి రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తహశీల్దార్‌కు శాలువ కల్పి సత్కరించారు. మండంలో ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఆయన వెంట ఆర్ఐ జయంతి ఉన్నారు.

మత్స్యకార సమస్యలను పరిష్కరించాలని వినతి

బంగారుపాళ్యం: మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని మండల మత్స్యకారుల సంఘం సభ్యులు రాష్ట్ర పాలఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజాకు విన్నవించారు. సోమవారం ఆయన స్వగహంలో మర్యాదపువ్వకంగా కలిసి మత్స్యకారుల సమస్యలపై రాష్ట్రప్రభుత్వం తీసుకెళ్లాలని మత్స్యకారులకు అందించే రాయితీలు అందని వాళ్ళని ఇప్పించాలని కోరారు. అనంతరం నూతనంగా రాష్ట్ర పాలఏకిరి కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైనందుకు కుమార్ రాజా దుశాలలతో అభినందించారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘసభ్యులు కేశవులు, నాగరాజ, ఉమాపతి, రెడెప్ప, రాజేంద్ర, గంగయ్య, బాలాజీ, వెంకటేష్, హేమంత్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

గంగమ్మ సేవలో జెడి లక్ష్మీనారాయణ

చౌడేపల్లి: బోయకొండ గంగమ్మను మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. సోమవారం ఆయనకు ఆలయమర్యాదలతో అధికారులు అర్చకులు స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం పవిత్ర ప్రసాదాలు అందించారు.

నోటు పుస్తకాల పంపిణీ

గంగాధర నెల్లూరు: మండలంలోని అక్కన్నగారిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆర్.గంగాధరం తన సొంత డబ్బుతో సోమవారం విద్యార్థులకు నోటు పుస్తకాలు, వాటర్ బాటిల్, పెన్నులు, పెన్సిల్లు వంటి విద్యాసామగ్రి 24 మంది విద్యార్థులుకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎన్ రాజేంద్రన్, గుణశేఖర్ రెడ్డి, సిఆర్పిలు కుమారి, గుణశేఖర్, చైర్మన్ రేవతి, ఆశా వర్కర్ పావన, వాలంటీర్ లావణ్య ,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలు...

చౌడేపల్లి: సమాజంలో ఉన్నతస్థాయిని అందుకోవాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని రాజంపేట చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాల వైసిపి యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ అన్నారు. సోమవారం స్థానిక ఉన్నత పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజరెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు మురళి, గాజుల మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష ప్రజల్లోకి తీసుకెళ్లాలి '

బంగారుపాళ్యం: జగనన్న సురక్ష పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని డిఎల్‌డిఓ ఉమావాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బంగారు పాల్యం సచివాలయం-1ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని, ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో బలపరచాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య, మాజీ సర్పంచ్ కష్ణమూర్తి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వండి...

పాలసముద్రం: మండలంలోని అన్ని పంచాయతీల పారిశుధ్య కార్మికులకు గౌరవ వేతనాలు ఇవ్వడం లేదని సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈసందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ గత ఏడాదిగా తమకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో అప్పులు చేసి బతకాల్సి వస్తోందన్నారు. ఇలా నెలలు తరబడి జీతం ఇవ్వకపోతే ఏం తిని బతకాలని వాపోయారు. గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యవంతంగా ఉన్నారంటే తామే ముఖ్య కారణం, ప్రతిరోజు పరిసరాలను పరిశుభ్రం చేసి చెత్తాచెదారాలను రిక్షాలో తీసుకెళ్లి గ్రామానికి దూరంగా వేస్తున్నామని అందువలననే గ్రామాల్లో ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని గుర్తుచేశారు. అనంతరం ఎంపీడీవో ప్రేమ్‌రాజ్ కుమార్‌కి వినతిపత్రం అందించారు.

